

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 13 అక్టోబరు 2025 పేజీలు 8


# డిసిసి అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయ సేకరణ

- సమీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ పరిశీలకులు.
- 20 లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి
- ఏఐసిసి పరిశీలకుడు నారాయణస్వామి






**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా, డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తి చేస్తాము అని ఎఐసిసి పరిశీలకుడు నారాయణస్వామి అన్నారు. ఎఐసిసి చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి , అనిరుద్ రెడ్డి మరియు ఏఐసీసీ అబ్జర్వర్లు నారాయణ స్వామి, టీపీసీసీ అబ్జర్వర్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, ఉజ్మా షాఖీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చామని ఆసక్తి గల వారు ఎవరైనా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. జిల్లాలో 3 రోజుల పాటు అందుబాటులో ఉంటామని నియోజకవర్గాల వారిగా, బ్లాక్ వారిగా నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 20 వ తేదీ వరకు ఇవ్వాలని తెలియజేసారు, దరఖాస్తులను పరిశీలించి, జిల్లా నుంచి 6 మంది పేర్లను ఏఐసీసీ కి అందజేస్తామని తెలియజేశారు, అనంతరం మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలకు తీసుకుని ఏఐసీసీ... డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు. ఈనెల 16వ తేదీన దేవరకద్ర నియోజకవర్గంలో, 17వ తేదీన జడ్చర్ల నియోజకవర్గంలో, 18 వ తేదీన మహబూబ్నగర్ నియోజకవర్గంలో బ్లాక్, మండల స్థాయి నాయకులతో ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు సమావేశమై వన్ టు వన్ అభిప్రాయాలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ మన్నే, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్నాతకోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో వీసీ సమావేశం

- సమిష్టి బాధ్యతలతో అందరి సహకారం అవసరం




**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** ఆదివారం పాలమూరు విశ్వవిద్యాలయంలో 4వ నాతకోత్సవమనకు ఏర్పాటు చేసినటువంటి వివిధ కమిటీల పై ఉపకులపతి పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మరియు రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం పి రమేష్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.హాస్పిటలిటి కమిటీ చైర్మన్ చీఫ్ వార్డెన్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఎం కృష్ణయ్య మరియు మిగతా సభ్యులతో సమావేశంలో 16న జరిగే కార్యక్రమానికి ఎలాంటి లోటు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మీడియా కమిటీ చైర్మన్ ఎస్సీ ఎస్టీ సెల్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ నాగం కుమారస్వామి మరియు మిగతా సభ్యులతో సమావేశం నిర్వహించి 16న జరిగే స్నాతకోత్స వానికి ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మరియు ఇతర యూట్యూబ్ ఛానల్స్ సిటీ కేబుల్స్ కి ప్రత్యేకంగా స్క్రీన్ ఏర్పాటుచేసి లైవ్ ఇచ్చే విధంగా చూడాలని సూచించారు.స్నాతకోత్సవానికి విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు, గోల్డ్ మెడల్ స్పాన్సర్స్ ప్రముఖులు, హాజరవుతున్నందున పార్కింగ్ గాని ఏ ఇతర సమస్యలు ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,డాక్టర్ జె.మాలవి ప్రిన్సిపల్ న్యాయ కళాశాల డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, డాక్టర్ బి భూమయ్య, డాక్టర్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ జిమ్మి కాటన్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ బషీర్ అహ్మద్ డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ నాగసుధ డాక్టర్ లక్ష్మి డాక్టర్ స్వాతి, డాక్టర్ సబిత, డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాక్టర్ ప్రదీప్ డాక్టర్ సురేష్, పాల్గొన్నారు.

# నడకతో జీవన ప్రమాణం పెరుగుతుంది

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రతి రోజు నడవడం అలవాటు చేసుకోవడం వల్ల మనిషి జీవన ప్రమాణం పెరిగే అవకాశం ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవ సందర్భంగా ఎస్వీఎస్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో పద్మావతి కాలనీ కృష్ణ టెంపుల్ కమాన్ నుంచి ఎస్ వీ ఎస్ అస్పత్రి వరకు ఆదివారం ఏర్పాటు చేసిన వాక తాన్ ను (నడక ) ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్వీఎస్ ఆసుపత్రిలో అవినాతన వైద్య సేవలు అందిస్తూ, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించే సామాజిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సురక్షిత వైద్య సేవలు అందించడంలో ఎస్ వి ఎస్ ఆస్పత్రి ముందు బాగాన ఉందని, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తుందని కొనియాడారు. సురక్షిత వైద్య సేవలు అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. తక్కువ ఖర్చుతో మోకాళ్ళ నొప్పుల ఆపరేషన్ : ఎస్వీఎస్ ఆసుపత్రి డైరెక్టర్ కె.జే.రెడ్డి మోకాళ్ల నొప్పులతో పాటు అన్ని రకాల శాస్త్ర చికిత్సలకు తక్కువ ఖర్చుతోనే అదునాతన వైద్య సేవలు అందిస్తున్నామని ఎస్వీఎస్ ఆస్పత్రి ఎం.డి.కే.జే.రెడ్డి అన్నారు. కీళ్ల నొప్పులపై విస్తృత అవగాహన కల్పించాలని ప్రతి ఏటా ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, విద్యార్థులు సిబ్బందితో కలిసి ఉమ్మడి నడక చేపడుతున్నామన్నారు. ఎంతోమంది గ్రామీణ ప్రాంత ప్రజలు మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నప్పటికీ అవగాహన లేక భయంతో వైద్యం చేయించుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. రోజువారి నడక వల్ల ఆపరేషన్ లేకుండానే కీళ్ల నొప్పులు రాకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఎక్సరసైజ్ వల్ల కండరాలు బలంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్వీఎస్ ఆడిటోరియంలో తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మిడ్ టర్మ్ సిపిడి- 2025 కార్యకమంలో పాల్గొని ఆర్థోపెడిక్ శాస్త్ర చికిత్సల్లో ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసిన ఆర్థోపెడిక్ ప్రొఫెసర్లు, వైద్యులకు అభినందించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ ఆసుపత్రి ప్రెసిడెంట్ డైరెక్టర్ రామ్ రెడ్డి, వివిధ జిల్లాలు రాష్ట్రాలకు చెందిన ప్రొఫెసర్లు వైద్యులు, వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.








# ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ లకు కనీస వేతనం ఇవ్వాలని

### డిమాండ్ సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ



**దరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఉప్పేర్ గ్రామంలో జరిగిన సీఐటీయు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడ మానవ విసర్జితాలను పరిశుభ్రం చేస్తున్న స్వీపర్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయవలసిందేనని డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోగా చెల్లించే వేతనాలలో కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేటి తరుణంలో విద్య వైద్యం వంటి కనీస సౌకర్యాలకు కూడా కార్మికులు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల ఆదాయాలు తక్కువగా ఉంటే జీవనం ఎలా సాగిస్తారని ప్రశ్నించారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వాలు, యాజమాన్యాలు వారికి సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించడంలో మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.మహిళా సంఘాలతో సంబంధం లేకుండ,పనిచేస్తున్న కార్మికుల ఖాతాలోనే నేరుగా స్వీపర్ కార్మికుల వేతనాలను జమ చేయాలని, సంవత్సరం మొత్తం వేతనాలు ఇవ్వాలని,ఈ విద్యా సంవత్సరం పెండింగ్లో ఉన్న మూడు నెలలు వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్వీపర్ లకు ఉద్యోగ భద్రత కల్పించి పియఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం దరూర్ మండల స్వీపర్ కార్మికుల కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా లక్ష్మన్న, కో కన్వీనర్ గా ఏసన్న సభ్యులుగా లాలన్న, భగవంతు,నరసింహ,బాబు,తిమ్మక్క, బాబు నాయుడు లతో ఎనిమిది మందిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు ధరూర్ మండల కన్వీనర్ ఎం. శ్రీనివాస్ డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఉప్పేర్ అంజి,ఆశాలు భారతి,నాగరత్నం,విఓఎ నారాయణ,వసతి గృహ కార్మికుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది



**ఐజ సూర్య న్యూస్ :** రైతుల ఆదాయం రెట్టింపు దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నూతన పథకాలు ఎస్.రామచంద్ర రెడ్డి అయిజ పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ సర్కిల్లో అయిజ మండల అధ్యక్షుడు ఉప్పరి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రైతుల ఆదాయం పెరగడం కోసం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ప్రారంభించిన సందర్భం గా అందులో భాగంగా పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణమ్మ కృషి వలన జోగులాంబ గద్వాల జిల్లా కు దన్ దాన్య యోజన పథకం ద్వారా 260 కోట్లు మంజూరు అయిన సందర్భంగా ఆదివారం నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు అనంతరం బిజెపి జిల్లా ఎన్నికల కన్వీనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్గా పథకం ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లా రైతాంగానికి లాభదాయకంగా మారనున్న ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన వ్యవసాయ రంగం కోసం రూ. 42 వేల కోట్లు దేశంలోని వ్యవసాయం, దాని అనుబంధ విభాగాల అభివృద్ధి కోసం రూ. 42,000 కోట్లకు పైగా విలువైన రెండు పథకాలు, ఇతర ప్రాజెక్టులకు నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. రైతులకు సులభతర రుణాలు అందించడం, సాగు ఉత్పాదకత పెంపొందించడం నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచడం ఈ పథకాల ముఖ్య ఉద్దేశాలు. ప్రారంభించిన కీలక పథకాల్లో ఒకటి ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజన (పీఎండిడివై) ఈ పథకం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 100 జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఒకటి ఇందుకు కృషి చేసిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ కి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం రైతుల ఆదాయాన్ని పెంచడం కాక, సాగుకు సంబంధించిన సామగ్రిని అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పాడి పశువులు, గొర్రెలు, కోళ్ల పెంపకం వంటి అనుబంధ రంగాలపై రైతులు దృష్టి పెట్టాలి.వ్యవసాయ ఉత్పాదకత, నీటిపారుదల, రుణ సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శులు లక్ష్మణ ఆచారి మారెప్ప రాజశేఖర్ మహేష్ మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## చిన్న తాండ్రపాడు గ్రామంలో గడపగడపకు బిజెపి చేరుకుంది జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి నాయకులు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆదివారం చిన్న తాండ్రపాడు గ్రామంలో గడపగడపకు బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ దేశంలో ప్రతి గ్రామానికి నేరుగా బడ్జెట్ వేస్తున్న ప్రభుత్వం మన బిజెపి ప్రభుత్వం అని అన్నారు.అందులో ఈ పథకాలు సిసి రోడ్లు రైతు వేదికలు కరోనా నుంచి ఉచిత సన్న బియ్యం పంపిణీ ఆయుష్మాన్ భారత్ అంగన్వాడి సెంటర్లకు గర్భిణీలకు మరియు చిన్నారులకు పౌష్టికాహారం ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి గ్రామాలలో ఒకటి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు ఇలా గ్రామంలో ప్రతి సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బడ్జెట్ కాబట్టి అదే విధంగా దేశ భద్రత విషయంలో సింధూర్ విజయం ఆర్థికంగా ప్రపంచంలోనే అన్ని దేశాలకు దీటుగా దినదిన అభివృద్ధి జరుగుతూ పల్లెలను పట్టణాలను దేశాన్ని చాలా తక్కువ సమయంలో అభివృద్ధి చేసి చూపిస్తున్నటువంటి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఇలా చెప్పుకుంటూ పోతే భారతీయ జనతా పార్టీ భారత దేశంలో 140 కోట్ల ప్రజలకు మంచి ఆర్థిక సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం కాబట్టి రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను కచ్చితంగా గెలిపిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న తాండ్రపాడు బూత్ అధ్యక్షులు భీముడు సతీష్ వెంకటేష్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలల పటిష్టత కు కృషి చేయాలి




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల సమస్యల పరిష్కారానికి, వాటి పటిష్టతకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయ్యేవిధంగా చొరవ తీసుకోవాలని పిఆర్టియు తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు, ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్ లు ఆదివారం హైదరాబాదులోనీ రంగారెడ్డి జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో జరుగుతున్న పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు ఎం. చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు ప్రాతినిధ్యం చేశారు.ప్రాతినిధ్యం చేసిన అంశాలు ఇప్పటికే ఉన్న ఎస్జీటీ పోస్టులను తగ్గించి వాటిని హైస్కూల్ కు పి.ఈ.టీ గా కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనను పిఆర్టియు తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తోంది. అట్టి సర్ ప్లస్ ఎస్జీటీ పోస్ట్ లను ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ (పిఎస్.హెచ్ఎం) గా మార్చే విధంగా రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ప్రభుత్వాన్ని ఒప్పించాలి. ప్రాథమిక పాఠశాలలు విద్యారంగానికి పునాది వంటివి . కావున ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎం పోస్టును మంజూరు చేయాలి. అలాగే తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలి.జీ.ఓ 317 వలన వేరే జిల్లాలకు బదిలీ అయి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న స్పౌజ్ ఉపాధ్యాయుల బాధలను అర్థం చేసుకొని స్పౌజ్ ఉపాధ్యాయ బదిలీలు ప్రభుత్వం నిర్వహించడం జరిగింది. కానీ ఇంకా కొద్దిమంది స్పౌజ్ ఉపాధ్యాయులు మిగిలిపోవడం జరిగింది. కావున మిగిలిపోయిన స్పౌజ్ ఉపాధ్యాయులకు కూడా బదిలీలు నిర్వహించి, వారికి న్యాయం చేయాలి. అలాగే 317 జీవో బాధితులందరికీ కూడా న్యాయం జరిగేలా ప్రాతినిధ్యం చేయాలి. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకాలపు వేతనాలు వెంటనే చెల్లించాలి. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాతినిధ్యం చేయాలి. టెట్ పై మినహాయింపు లభించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా ప్రాతినిధ్యం చేయాలి. ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి.పెండింగ్ డిఏ లు విడుదల అయ్యేలా, నూతన పిఆర్సి ని ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రాతినిధ్యం చేయాలనీ పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కి , రాష్ట్ర అధ్యక్షులు ఎం.చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావులకు పిఆర్టియు తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు, ప్రధాన కార్యదర్శి భూపతి సింగ్ ప్రాతినిధ్యం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, నవాబుపేట మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

### - నూతన పిఆర్సి కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించాలి

### టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్




**పాలమూరు సూర్య న్యూస్:** ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లు లు, 5 డి.ఏలను,ఈ కుబేర్ లో మూలుగుతున్న పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఆది వారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బిల్లులను పెండింగ్లో ఉంచడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన వేతన సవరణ కమిటీ (పి ఆర్ సి)రిపోర్టును వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు.దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ కి సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. డీఈవో, డిప్యూటీ డిఇఓ ,ఎంఈఓ పోస్టులను వెంటనే మంజూరు చేసి,ఖాళీలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో కేస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి. భాస్కర్, జిల్లా కార్యదర్శులు వేణుగోపాల్,డి అజయ్, ఎం మన్యం, హేమంత్ కుమార్, సుదర్శన్,జయంతి,అర్చన,శివరాజ్, కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు, వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారు లపై చర్యలు తీసుకోవాలి

### వార్షికోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్ చేశా రు.ఆదివారం నారాయణపే ట జిల్లా కేంద్రంలోని అంబేద్క ర్ భవన్ లో సమాచార హక్కు చట్టం -2005 , 20వ వార్షికోత్సవం సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు పంతిగి చిన్నయ్య ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ,అక్టోబర్ 12న అమలు లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకు న్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ల్లో వార్షికోత్సవాలు నిర్వహి స్తున్నమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అధికారికంగా నిర్వ హించాలని చెప్పినప్పటికీ వివిధ జిల్లాలో అధికారులు నిర్లక్ష్యం చేస్తూ,ఆర్టీఐ గురించి అవగాహన కల్పించలేక పోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాలనలో పారదర్శ కత, జవాబుదారీతనం పెం పొందించకుండా, అవినీతిని నిర్మూలించకుండా పోయింద ని విమర్శించారు. ఈ సమావే శంలో లీగల్ అడ్వైజర్ లక్ష్మీ నారాయణ,జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సభ్యులు గజలప్ప, జిల్లా సలహాదారుజిందప్ప,నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జీ గణేష్, అసెంబ్లీ సభ్యులు సంధ కృష్ణ, మాణిక్యాల రమేష్, మండల అధ్యక్షులు వెంకటయ్య, బ్రహ్మయ్య, మురళి, రాము,రవి నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి



**కోడేరు, సూర్య న్యూస్:** మండలంలోని ఉపాధి హామీ కూలీలంతా తమ జాబు కార్డు నంబర్ తో ఈ కేవైసీ చేయించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి తెలిపారు. ఈ కేవైసీ చేయించుకోకపోతే ఉపాధి హామీ కార్డు రద్దువుతుందన్నారు. ఉపాధి హామీ కార్డ్ రద్దవడంతో పని చేసినప్పటికీ డబ్బులు రావని ఆయన తెలిపారు. ఈ కేవైసీ చేయించుకోవడం ద్వారా ఎల్లప్పుడూ ఉపాధి హామీ కార్డుపై పని చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# బిజెపి లో భారీ చేరికలు

- పార్టీ కండువా కప్పి బిజెపి లోకి ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ
- తెలంగాణలో బిజెపి అధికారం రావడం ఖాయం
- బిజెపి తోనే గ్రామాల అభివృద్ధి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పాలమూరు రూరల్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన 100 మంది యువకులు ఆదివారం మహబుబ్ నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొంగు గంగన్న అధ్యక్షతన పార్టీలో చేరారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.పార్లమెంట్ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.డీకే అరుణ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చే పార్టీ ఏదైనా ఉంది అంటే ఒక బీజేపీ కే అవకాశం ఉంది అని రాష్ట్ర ప్రజలంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. ఇందుకు నిదర్శనం పార్టీలో చేరిన యువతను చూస్తే అర్థమవుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యపడుతుందని గ్రామీణ ప్రాంత యువత నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేసేందుకు ముందుకు వచ్చి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అత్యధికంగా బిజెపి అభ్యర్థులను గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని కోరారు. భవిష్యత్తు రాజకీయాలు యువత కీలకపాత్ర ఉంటుందని ఆమె తెలిపారు. బీజేపీ పార్టీలో చేరిన కె శ్రీనివాసులు ,జంబుల నరేష్, కొస్గి రవి,చెంచు రాజు,కటిక శివ ,కావాలి రమేష్,కావాలి నరేష్,కటిక దామోదర్, అలకుంట పవన్,కుమ్మరి శ్రీకాంత్ ,గుళ్ళ శివకుమార్,అలకుంట నరేష్,పిట్టల యాదగిరి,కోస్గి వెంకటేష్,ధ్యావని నరేష్,కటిక శివ,గుళ్ళ కాశీం,మంగలి శేఖర్,చెంచు అంజి ,యం.శ్రీకాంత్, కోస్గి ఆంజనేయులు, ధ్యావని శేఖర్,కావాలి బాలరాజు,పంతుల నందు,వాల్క శివ,గుడేపు నరేష్, గుడేపు అంజి,కుమ్మరి సాగర్,కుమ్మరి సురేష్,గుళ్ళ శ్రీశైలం,చెంచు శాంతి, మంగలి మల్లేష్ లను పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా బిసి మొర్చ అధ్యక్షుడు యాదయ్య , పార్లమెంట్ మీడియా కన్వీనర్ కోస్గి సతీష్ కుమార్ , మండల అధ్యక్షులు బొంగు గంగన్న, మాజీ మండల అధ్యక్షుడు కోడూరు తాజా మాజీ ఎంపిటీసీ రాజు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర గౌడ్, మండల కార్యదర్శి జెల్లీ కోటీష్ ,మండల బిజెపి బి జె వై యం మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ మరియు పతేపూర్ గ్రామ ముఖ్య నాయకులు రామచందర్ నాయక్,కల్యాణ్, బోటుక కాశీం, మాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీ కోఆప్షన్ ను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మహబూబ్ నగర్ లోని నేహా సన్ షైన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ కు చెందిన మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహిముద్ ను ఆదివారం



మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డిలు వేర్వేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా మహిముద్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

# బొల్లెమోని కుంటకు గండి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల పరిధిలోని కూచూరు గ్రామంలో గల బొల్లెమోని చిన్నకుంటకు గండిపడింది. దీనివల్ల కుంటలోని నీరంతా వృథాగా ప్రవహిస్తూ,పంట పొలాల్లోకి నీరు చేరడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి.దీంతో కుంటలోని



నీరంతా వృధా కావడమే కాకుండా,పంటకు కూడా నష్టం ఏర్పడుతుందని.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కుంటకట్టకు మరమ్మత్తులు చేపట్టి,నీటి వృధాను నివారించి పంటకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుని,ఆయకట్టు రైతుల పంటలను కాపాడాలని,గ్రామ మాజీ సర్పంచ్ రవి(లక్ష్మమ్మ) కోరారు.

# విజయవంతమైన ఆర్ ఎస్ ఎస్ ఖండ పథసంచలన్.

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవాలల్లో భాగంగా ఊట్కూర్ ఖండ లోని జాజాపూర్ గ్రామంలో పత సంచలన్ కార్యక్రమమును ఘన%శీ%గా నిర్వహించడం జరిింది. ఇట్టి కార్యక్రమంలో ఊట్కూర్ నగర కార్యవాహ బన్నెష్ ఆద్వర్యంలో దాదాపు 70 మంది స్వయం సేవకులు ఊట్కూర్ నుండి పూర్తీ గణవేశ్ ధరించి పల్గొండం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య వక్త ముడుపు యాదిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని, ఈ వంద సంవత్సరాల ఆర్ ఎస్ ఎస్ ప్రయాణంలో ఎంతో మంది దేశ భక్తులను, దేశానికి మంచి ప్రధానులను అందించిది అని తెలపడం జరిగింది. దేశ రక్షణకు, ఆపద సమయంలో, సేవ కార్యక్రమాల్లో ఆర్ ఎస్ ఎస్ ఎప్పుడు





ముందు ఉంటుంది అని తెలపడం జరిగింది. 1925 సంవత్సరంలో డా: హెడ్గేవర్ కేవలం ఐదు మంది వ్యక్తులతో నాగపూర్ లో ప్రారంభించిన ఆర్ ఎస్ ఎస్ ఇప్పుడు ప్రపంచంలోని 161 దేశాలలో విస్తరించింది అని , ప్రపంచంలో అతి పెద్ద సంస్థ అని తెలపడం జరిగింది. దేశానికి సేవ చేయాలంటే ఉంటే భారత సైన్యంలో ఉండాలి, లేదా ఆర్ ఎస్ ఎస్ స్వయం సేవక్ గా ఉండాలి అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దాదాపుగా 400 మంది స్వయం సేవకులు పాల్గొండం జరిగింది.

# లయన్ అశ్విని చంద్రశేఖర్ కు -డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం ప్రదానం

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** విద్యా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం -2025 లభించింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వావ్ మ్యూజిక్, యువతేజం ట్రస్ట్, కలాం విజన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు సిటీ కల్చరల్ హాల్ లో జరిగిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యా రంగంలో తనదైన శైలిలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అదనపు డి సి పి రామదాసు తేజవత్ నాయక్, హైదరాబాద్ సిటీ స్మాల్ కాజాస్ కోర్టు సూపరింటెండెంట్ పి.వి.పి.అంజనీ కుమారిల చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు - 2025 ను అందుకున్నారు. చంద్ర శేఖర్ కు అవార్డు ను ప్రదానం చేసిన వారిలో చిత్ర నిర్మాత గుర్రపు విజయ్ కుమార్ ,ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ సి. నారాయణ స్వామి, వావ్ మ్యూజిక్ ఫౌండర్ చైర్మన్ పి.వి.లక్ష్మీ, యువతేజం కలాం ట్రస్టు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.కరీముల్లా, ధర్మన్న



కళాపీఠం ఫౌండర్ చైర్మన్ రాధా కుసుమలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి, విద్యార్థుల ఉన్నతికి అశ్విని చంద్రశేఖర్ అందిస్తున్న సేవలు అమోఘమని అభినందించారు. కాగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం అందుకున్న అశ్విని చంద్రశేఖర్ ను మండల విద్యాధికారి పి.బలరాం, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ, వివిధ పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యం కావాలి

- బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్
- జిల్లా అధ్యక్షులుగా జక్కనపల్లి టి. నర్సింహ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బిసి లకు ఎవరి బిక్ష వద్దని రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి బిసి పనిచేసి అధికారం దక్కించుకోవాలని బిసి కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్,ఉపాధ్యక్షుడు బొక్క కాశీనాత్ పిలుపునిచ్చారు.ఆదివారం నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారమే లక్షంగా బీసీ కులాల ఐక్యవే దిక కార్యాచరణను రూపొం దించుకొని పని చేయాల





న్నారు.బీసీలు ఈ అగ్రకుల పాలకులు ఇచ్చే రిజర్వేషన్లపై ఆధారపడకుండా మన ఓటు మనకే మన నాయకత్వానికి వేసుకుని బీసీలను గెలిపిం చుకునే దిశగా బీసీ యువత ను చైతన్యం చేసే దిశగా కార్యాచరణ రూపొందించు కొని ముఖ్యమంత్రి కుర్చీయే లక్ష్యంగా బీసీలు ఏకం కావ లసిన అవసరం ఉందన్నారు. 60 శాతం పైగా ఉన్న బీసీలు స్వతంత్రం వచ్చిన 80 ఏళ్ల నుండి యాచకులుగా మిగిలి పోతున్నారని అన్నారు. బీసీ ల ఓటు బీసీ లకే అన్న నినా దంతో రాజ్యాధికారం వైపు బీసీ ప్రజలు ఏకం కావాలని అన్నారు. అనంతరం 11 మంది బేరర్స్ తో కలిపి బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా కమిటీనిఎన్నుకున్నారు.నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా టి. నర్సింహా ముదిరాజ్ నియ మిస్తూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారికి నియామక పత్రం అందజేశారు.ఈ సమావేశంలో సంధ్యమ్మ, విజయ్ మహేంద్ర, రాష్ట కార్యదర్శులు భీమేష్ ముదిరాజ్, వెంకటేష్, జిల్లా నాయకులు రాములు గౌడ్, ఆంజనేయులు, నర్సింలు , కే. పరుశురాం, వి.తిప్పరాజ్, జి. రామన్ గౌడ్ , వి సత్యన్న చారి, కుమ్మరి నరసింహం , వెంకటయ్య చారి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే ఫింగర్ ప్రింట్ డివైస్ తనిఖీలు. - ఎస్సై వెంకటేశ్వర్లు.

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ముందస్తు నేరాలను అరికట్టేందుకు ఫింగర్ ప్రింట్ డివైస్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లో ముందస్తు నేరాల నియం త్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అను మానిత వ్యక్తులను పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లూ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపా రు. నారాయణపేట బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో నారాయ ణపేట పోలీసులు సంతోష్, రవి కుమార్ లు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తని ఖీలు నిర్వహించారు. అను మానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరి శీలించి, ఆధునిక సాంకేతి కతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలి ముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అను మానాస్పద వ్యక్తులు గమ నించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



**బహిరంగ ప్రకటన**

తేది : 13-10-2025

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా !

నా క్లైంటు శివ నరసింహులు తండ్రి శివ చుక్కయ్య వృత్తి వ్యాపారము నివాసము కావేరమ్మపేట గ్రామము జడ్చర్ల మండలము గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా! మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం బురెడిపల్లి గ్రామ శివారుల్లో గల భూమి సర్వే నెంబర్: 123/1 ప్లాటు నెంబర్: 108/ఎ విస్తీర్ణం 203.33 చదరపు గజాలు ప్లాటు యజమానురాలైన కీ.శే. శివ వాణి శ్రీ భర్త చుక్కయ్య గారి ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ : 463/1992 మరియు 538/ 1993 గలది. ఇవ్వడు నా క్లైంట్ వద్ద లభ్యముగా లేదు ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా "Missing Certificate" ఇచ్చియున్నారు. కావున తెలియజేయునది ఏమనగా ఇట్టి ప్లాటు పై ఎవరికైనా వ్యక్తులు సంస్థలు ఏజెన్సీలు తదితరములు ఏమైనా అభ్యంతరాలు హక్కులు క్లైములు ఉన్న యెడల క్రింది చిరునామలో ఏడు రోజులలో తమ అభ్యంతరాలను హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మరియు ఎవరికైనా అట్టి దస్తావేజులు దొరికినచో క్రింది చిరునామాలు ఇవ్వగలరు భవిష్యత్తులో వచ్చు ఏదేని న్యాయపరమైన చిక్కులు వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగ ప్రకటన జారీ చేయనైనది.

హద్దులు :
తూర్పు : ప్లాట్ నెంబర్ 108/బి
పడమర : ప్లాట్ నెంబర్ 91/బి
ఉత్తరం : 20 ఫీట్ రోడ్
దక్షిణం : ప్లాట్ నెంబర్ 109

శంకర్ నారాయణ ఘువార్,
MBA, L.L.B. న్యాయవాది
చంద్రగార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి,
జడ్చర్ల, 509301, మహబూబ్‌నగర్ జిల్లా
ఫోన్ నెంబర్ : 9849573451

## బీసీ ల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి...



**కోస్గి సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీలను వంచించడమేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు గొల్ల నర్సిములు అన్నారు.ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లో సుమారు 63 శాతం బీసీ జనాభా ఉన్న స్థానిక ఎన్నికల్లో 42 శాతం ఇవ్వడానికి ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారో నని అన్నారు. రాజకీయంగా బీసీలకు దక్కాల్సిన వాటా వస్తే ఓర్వలేని వారు కోర్టుకు వెళ్లడం అర్థం లేని విధానమని అన్నారు.బీసీల హక్కుల కోసం అందరూ సంఘటితమై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశానుసారంగా అక్టోబర్ 14న బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని కుల సంఘాలు మేధావులు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాలని, ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు,వ్యాపార సముదాయాలు కూడా బందుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రమేష్, చెన్నప్ప, గోపాల్, శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### 2001నుంచి 2013 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001నుంచి 2013 వరకు పదవ తరగతి చదువుకున్న 13 బ్యాచ్ల పూర్వ విద్యార్థులు ఏకతాటిపై చేరి ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమావేశ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డ వారంతా బడి ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగ క్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు సూమారు 30 మంది ఉపాధ్యాయులను విద్యార్థులు ఆహ్వానించి వారికి శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించి పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వల్లనే నేడు ఉద్యోగం, వ్యాపారం ఇతర వివిధ స్థాయిల్లో స్థిరపడ్డామని పలువురు పూర్వ విద్యార్థులు కొనియాడారు. అంతకుముందు చదువుకున్న రోజులు,చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు.విద్యార్థినీ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. కష్టం వస్తే తోబుట్టువులుగా మేము ఉన్నామని చిన్ననాటి స్నేహితురాల్లకు భరోసా కల్పించారు. ఆనంతరం ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 30 మంది ఉపాధ్యాయులు,400 మంది ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులోచాకలి పల్లి గ్రామ వాసికి సన్మానం



**గోపాలపేట, సూర్య :** మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పోతుల వెంకటేశ్వర్ రెడ్డి కి తమిళనాడు రాష్ట్రం లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆచార్య జొన్నలగడ్డ వెంకటరమణ శాలువా కప్పి సన్మానించారు మధురై కామరాజు విశ్వవిద్యాలయంలో డాక్టర్ వాసిలి వాజ్మీయం దృక్పథాల ఆవిష్కరణ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ పోతుల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని విశ్వశ్రయః కావ్యం విశ్వర్షి డాక్టర్ వాసిలి వాజ్మయః అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసిలి వసంత కుమార్ డాక్టర్ కాటమరెడ్డి రామలింగారెడ్డి డాక్టర్ అసిరెడ్డి లక్ష్మి డాక్టర్ జానయ్య డాక్టర్ శివరాత్రి సుధాకర్ పల్లపు స్వాతి డాక్టర్ మంత్రి శ్రీనివాస్ డాక్టర్ అట్టెం దంతయ్య మదురై కామరాజు విశ్వవిద్యాలయం వివిధ శాఖల ప్రొఫెసర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లి మండలంలో దళితుల భూములపై అక్రమార్కుల విలయతాండవం భయభ్రాంతుల్లో దళిత రైతులు.

**- ప్రభుత్వం ఇచ్చిన భూమిలో దళితులు వ్యవసాయం చేసుకుంటే దాడులు చేస్తున్న వైనం.**

**- మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించాలని దళిత రైతుల డిమాండ్.**





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో దళితులకు ప్రభుత్వం కేటాయించిన భూములపై కొందరు ప్రభావశీలులు, అక్రమార్కులు కన్నేసి అక్రమంగా పట్టాలు చేసుకుంటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిణామం దళిత రైతుల్లో తీవ్ర ఆవేదనకు దారి తీసింది. 1975లో ఇందిరా గాంధీ ప్రభుత్వం సీలింగ్ చట్టం కింద సర్వే నంబర్ 315 పరిధిలోని సుమారు 16 ఎకరాలు 32 గుంటల భూమిని 11 మంది దళిత రైతులకు జీవనోపాధి కోసం కేటాయించింది. అప్పటి నుండి రైతులు ఆ భూమిని సాగు చేసుకుంటూ పంటలు పండించుకుంటున్నారు. అయితే ఇటీవల కాలంలో కొందరు బీసీ కులానికి చెందిన వ్యక్తులు ఆ భూములపై హక్కులు సాధించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. రైతులు ఇది మాకు ప్రభుత్వం ఇచ్చిన భూమి అని ప్రశ్నించగానే వారిపై దాడులు జరుగుతున్నాయని సమాచారం. పెద్దకర్పాముల గ్రామంలో దళితులను దుస్తులు లేకుండా చేసి, కర్రలు రాళ్లతో దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. దళితులను అవమానకరంగా దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.దళితుల భూముల విషయంలో అధికారులు కూడా నిశ్చలంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆర్డీవోలు, రెవెన్యూ సిబ్బంది దళితులకు ఇచ్చిన భూములపై నోటీసులు లేకుండానే మరొకరికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దళిత రైతులు ప్రభుత్వం ఇచ్చిన భూమిని మేము సాగు చేసుకోవడమే మా జీవనోపాధి. దానిని కూడా లాక్కోవాలనుకోవడం అన్యాయం అని వాపోతున్నారు. ఈ ఘటనలపై రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి దళితుల భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అభివృద్ధికి హిందీ భాషే సోపానం

### ప్రచార సమితి అధ్యక్షుడు హారీ నారాయణ భట్టడ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** హిందీ భాష నే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనకు సోపానం అని నారాయణపేట హిందీ ప్రచార సమితి అధ్యక్షుడు హరి నారాయణ భట్టడ్ అన్నారు.ఆదివారం హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాల,కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ ప్రతిభ పాటవా పోటీలలో గెలుపొంది విద్యార్థులకు హిందీ ప్రచార సమితి అధ్యక్షులు హరినారాయణ భట్టడ్, హిందీ అసిటెంట్ ప్రొఫెసర్ నర్సింహా రావు కళ్యాణి చేతుల మీదుగా నగదు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకుంటే అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తారు అని తెలిపారు. ఈ భాష దేశ ప్రజలను ఐక్యం చేయుటకు సహాయ పడుతుందని అన్నారు . ప్రతి భారతీయుడు హిందీ భాషని గౌరవిస్తే ప్రపంచంలో కూడా అన్ని దేశాలు గౌరవిస్తాయని తెలిపారు.నేడు హిందీ భాష ప్రపంచ భాషగా గుర్తిపుపోందినది అన్నారు.దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉద్యోగాలు చేయాలంటే ఖచ్చితంగా హిందీ భాషను తప్పకుండా నేర్చుకోవాలని ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులు సహితం అంటున్నారని తెలిపారు.ఈ భాష వస్తె వ్యాపార,మీడియా,బ్యాంక్ మరియు అనేక ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.జాతీయ భాష,ప్రభుత్వ భాష అయిన హిందీ భాష ప్రచారం చేయుటకు స్థానిక హిందీ ప్రచార సమితి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి హిందీ ప్రియులు వారికి సహకరించి హిందీ భాష అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ కాంబ్లే,సహా కార్యదర్శి సుఖ్ దేవ్,ఆత్మరావు ఎడ్కె, విఠల్ రావు, బల్వీర్,రాకేష్,హెచ్.నర్సింహా,రామకృష్ణ,దీపక్ ,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడి, చిన్నారికి గాయాలు

### - ప్రాంతంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన సంఘటన స్థానికులను కలవరపరిచింది. కాలనీలో ఆడుకుంటున్న చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. గాయపడిన చిన్నారిని తండ్రి నక్క శ్రావణ్ కుమార్ వెంటనే జిల్లా జనరల్ ఆసుపత్రి, అప్పంపల్లికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి చిన్నారిని పర్యవేక్షణలో ఉంచారు. ఈ ఘటనతో కాలనీలో భయాందోళన నెలకొంది. రోజురోజుకీ వీధి కుక్కల సంఖ్య పెరుగుతోంది. అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. పిల్లలు బయటకు రావడానికే భయపడుతున్నారు, అని పిల్లల తల్లిదండ్రులు ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాంతంలో వీధి కుక్కల దాడులు పెరగడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మానవులపై, పశువులపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామ ప్రధాన రోడ్డు వరద కోతకు గురై పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో గ్రామస్తులకు రాకపోకలకై తీవ్ర ఇబ్బందులు ఏర్పడింది. మండల ఎంపీడీవో జయరాం నాయక్,ఏఈ కురుమూర్తిలు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజుకు సూచనలు చేశారు. కాగా శనివారం గ్రామ యువ నాయకులు జైపాల్ యాదవ్ సహాయ సహకారాలతో పంచాయతీ కార్యదర్శి మొరం పోయించి,గొయ్యిని పూడ్చి రోడ్డుకు మరమ్మత్తులు చేశారు. ఈ విషయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ధ్యానం సర్వరోగ నివారిణి : డాక్టర్ రామకృష్ణ



**ధన్వాడ సూర్యన్యూస్ :** ధన్వాడ మండలంలోని యన్ యన్ నాయుడు సన్స్ ఫామ్ హౌస్ దగ్గర ఆదివారము పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వహించారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ధ్యానం వలన సంపూర్ణ శారీరక ఆరోగ్యం, ఏకాగ్రత,జ్ఞాపకశక్తి,మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, పరస్పర అవగాహన, బుద్ధి కుశలత పనులలో నైపుణ్యం, సంకల్ప సిద్ధి, ఆత్మజ్ఞానం, చెడు అలవాటుల నుండి విముక్తి,మౌనం ద్వారా వాక్ శుద్ధి జరుగుతుంది సంకల్ప శక్తి పెరుగుతుంది మౌనం ద్వారా సమస్యలు అనారోగ్యము ప్రాబ్లమ్స్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకునే శక్తి పెరుగుతుంది ప్రతిరోజు ఎవరి వయసెంత ఉందో అన్ని నిమిషాలు ధ్యానం చేయాలి క్రమం తప్పకుండా అని ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ మెంబర్ డాక్టర్ రామకృష్ణ చక్కగా వివరించారు. ఇట్టి కార్యక్రమానికి ధన్వాడ మండలం, కొత్తకోట,వనపర్తి మహబూబ్నగర్, నారాయణపేట తదితరులు పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## బొడ్కనాయక్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**కొల్లాపూర్/కోడేరు, సూర్య న్యూస్:** కొల్లాపూర్ మండలం లచ్చునాయక్ తండా కి చెందిన బీఆర్ ఎస్ నాయకులు బొడ్క నాయక్ అనారోగ్యం తో బాధ పడుతు హైదరాబాద్ సిఎన్ఆర్ క్రిస్టల్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దామరగిద్ద జడ్.పి.హెచ్.ఎస్ 1987 -88 పదో తరగతి బ్యాచ్**



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 -88 లో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 37 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. కార్యక్రమానికి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి మాత చిత్రపటాలకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలు.... పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదికలో పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ తమ పిల్లలకు కూడా సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువులకు అసలైన విలువ ఇచ్చినట్టు అని అభివర్ణించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ నరసింహులు గౌడ్, జనార్దన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు, కే మొగులప్ప, కే శ్రీనివాస్, కే సాయిరెడ్డి, కె నర్సప్ప, కృష్ణయ్య గౌడ్, శంభు లింగం దామరగిద్ద జడ్.పి. హెచ్.ఎస్ జీహెచ్ఎం సురేష్ తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భాగవత సప్తాహం లో ఆదిశిలా క్షేత్ర చరిత్ర



**మల్దకల్ సూర్య న్యూస్:** పరమ పవిత్రమైన ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 8 నుండి 14 వరకు జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమంలో ఆదివారం ప్రముఖ పురాణ ప్రవక్త శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో శ్రీ ఆదిశిలా క్షేత్ర చరిత్ర గురించి భక్తులకు వివరించారు. కలియుగ ఆరంభమున శ్రీనివాసుడు వెలసిన క్షేత్రం ఈ గురించి వారు వివరించారు. సర్వదేవతలు వెలసిన క్షేత్రంగా కలియుగ వైకుంఠముగా గిరిశాల క్షేత్రాన్ని అభివర్ణించారు. భాగవత సప్తాహం కార్యక్రమాన్ని పరమాల సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాయచూరు జయ తీర్థ చారి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేంద్ర దాస్, పట్వారి అరవింద్ రావు, రమేష్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత.. నీ జాడేక్కడ..!

**- బాలానగర్ మండల కేంద్రంలో లోపించిన పారిశుధ్యం...**
**- తహసిల్దార్ కార్యాల ఆవరణలో కుప్పలు తేప్పలుగా చెత్తాచెదారం...**
**- పలు కాలనీలలో నిలిచిపోయిన మురుగు నీరు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు...**
**- ఈగలు దోమలు ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడే అవకాశం...**
**పట్టించుకునే వారే కరువు...!**

బాలానగర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ ను ప్రతిష్టాత్మక తీసుకొని గ్రామాలను ఓడిఎఫ్ స్వచ్ఛ గ్రామాలు గా చేస్తుంటే అధికారుల అలసత్వం నిర్లక్ష్యం కారణంగా బాలానగర్ మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మురుగునీటి నిల్వలు చెత్తా చెదరం కుప్పలు తేప్పలుగా దర్శనమిస్తున్నాయి ! మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాల ఆవరణలో పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం నిండడంతో దుర్వాసన వస్తుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు చెత్తాచెదారం ఎక్కువ నిండిపోవడంతో ఈగలు దోమలు ఎక్కువై కార్యాలనికి వచ్చే ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ ఆవేదన చెందుతున్నారు. బాలానగర్ సూర్య ఓ పక్క ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ నిర్వహిస్తుండడంతో పాటు పరిసరాలను గ్రామాలను



**తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్త ..**

పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్న కొంతమంది వ్యాపారస్తులు ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల చెత్తాచెదారం ఎక్కువ అయిపోతుండడంతో పాటు చిరు వ్యాపారస్తులు టిఫిన్ సెంటర్ నిర్వాహకులు తదితర వ్యాపార సముదాల నుండి వచ్చే వ్యర్థాలను చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేస్తుండడంతో పాటు మండల కేంద్రంలోని పలు కాలనీలలో మురుగు నీరు నిలిచిపోవడంతో దుర్వాసన భరించలేక పోతున్నామని ఈ చెత్త మురుగు నీటి వల్ల ఈగలు దోమలు ఎక్కువైపోయి రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు దుర్వాసన వల్ల తలనొప్పి రావడం దుర్వసన భరించలేక ముక్కులు మూసుకొని వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. నిత్యం ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధులు అధికారులు తిరుగుతుంటారని కానీ ఒక్కరు కూడా దీనిపై దృష్టి సారించి ఇక్కడి నుంచి చెత్తా చెదారంను మురుగు నీటిని తీసివేయించడం లేదని ప్రజలు అంటున్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు గొప్పలు చెప్పుకుంటారే ! తప్ప చేసేది మాత్రం శూన్యమని ? మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సైతం పారిశుధ్యం లోపించిందని ! దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నామని కిందిస్థాయి అధికారులకు ఎన్నిసార్లు మోర పెట్టుకున్న ఫలితం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు చెత్తాచెదారం కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో దోమలు ఈగలు ఇళ్లలోకి వచ్చి రోగాలకు గురి చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తాహసిల్దార్ కార్యాలయం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పేరుకు పోయిన చెత్తాచెదారంను తొలగించి ఎక్కడపడితే అక్కడ చిత్తచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో సైతం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. స్వచ్ఛత పై సంబంధిత శాఖ అధికారులు ఏవిధమైన నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి మరి.



**రైల్వే స్టేషన్ రోడ్డు సమీపంలో వైన్స్ షాపు వెనకాల కుప్పలు తేప్పలుగా దర్శనమిస్తున్న చెత్తాచెదారం...**



**బాలానగర్ మండల కేంద్రంలోని ఓ కాలనీలో నిలిచిపోయిన మురుగు నీరు...**

# బిసిలను బకరా చేస్తున్న కాంగ్రెస్

**- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వెనుకబడిన తరగతుల వారికి విద్యా,ఉద్యోగాలు,రాజకీయ రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని అది చట్టరూపం దాల్చుకుండ బిసి లను కాంగ్రెస్ ప్రభుత్వం బలికా బకరా చేస్తున్నదని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిల కు 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. ఆపార్టీకి మోసం చేయడమే అలవాటు తప్పా చిత్తశుద్ధి లేదని మండి పడ్డారు.కాంగ్రెస్ పార్టీ గతంలో మత పరమైన ఓటు రాజకీ యాలు చేస్తూ మతాల మధ్య చిచ్చు పెట్టిందని ఇప్పుడు బిసి రిజర్వేషన్ల ముసుగులో కులాల మధ్య చిచ్చు పెడుతు న్నదని విమర్శించారు.కానీ బీసిల పై కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం ప్రేమ చిత్తశుద్ధి లేదని అన్నారు.కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జి ఓ 9 నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మో సం బయటపడిందని అన్నా రు.నిజంగా బిసిలకు రిజర్వే షన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లు పై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదు రు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రక టిస్తారని ప్రశ్నించారు.అంతే కాకుండా కులగణన వివరా లు కోర్టులో ప్రవేశ పెట్టకపో వడం మోసమేనని అన్నా రు.ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జి ఓ ను కోర్టు కొట్టి వేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టా లనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండా రం బయట పడడంతో నెపా న్ని విపక్షాలపైకి నెడుతున్నారు. అనిమండిపడ్డారు.ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయా లను తిప్పికొట్టి బుద్ధి చెప్పా లని కోరారు.



# బీసీ ల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి...

**కోస్గి సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బీసీలను వంచించడమేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్ల నర్సిములు అన్నారు.ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ లో సుమారు 63 శాతం బీసీ జనాభా ఉన్న స్థానిక ఎన్నికల్లో 42 శాతం ఇవ్వడానికి ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారో నని అన్నారు. రాజకీయంగా బీసీలకు దక్కాల్సిన వాటా వస్తే ఓర్వలేని వారు కోర్టుకు వెళ్లడం అర్థం లేని విధానమని అన్నారు.బీసీల హక్కుల కోసం అందరూ సంఘటితమై పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశానుసారంగా అక్టోబర్ 14న బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు అన్ని కుల సంఘాలు మేధావులు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాలని, ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు,వ్యాపార సముదాయాలు కూడా బందుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రమేష్, చెన్నప్ప, గోపాల్, శ్రీనివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## కోహినూరు గార్డెన్ లో చోరీ సంఘటనపై కేసు నమోదు ఎస్ ఐ బి నరేష్

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి లోని కోహినూర్ గార్డెన్ ఫంక్షనాల్లో ఈ నెల 7న జరిగిన చోరీ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు, జెసిబి అంతరానికి సంబంధించిన పరికరాలు, ఇతర ఇనుప వస్తువులు ఐదున్నర క్వింటాలు గల సామాగ్రిని దొంగలు దోచుకెళ్ళారు, బాధితుడు ఎండి షరీఫ్ ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు, పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తామన్నారు.

## ఆలేరు ఆలయాన్ని సందర్శించిన కరాటి కళ్యాణ్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని ఆలేరు గ్రామంలో శివాలయంలో దుండగులు ప్రవేశించిన సంఘటన తెలిసి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి కరాటే కళ్యాణి ఆలేరు సందర్శించారు, గ్రామస్తులతో కలిసి ఆమె ఆలయంలో దుండగులు ప్రవేశించిన సంఘటనపై ఆరా తీశారు, దోషులకు చట్టపరంగా శిక్ష పడే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు.

## వైద్య ఉద్యోగి ఆకస్మిక మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బొమ్మ సాని నరసింహ కుమారుడైన లక్ష్మణ్ (42) ఆదివారం ఉదయం ఆకస్మికంగా గుండె పోటుతో చనిపోయాడు, లక్ష్మణ్ హైదరాబాదులోని కోటి ఆసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు, ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన తెలకపల్లి కి తరలించారు, విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి లక్ష్మణ్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, సంఘటనపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే తో పాటు జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ హనుమంతరావు పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ మాజీ ఎంపిటిసి సభ్యుడు ఆర్ రమేష్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓట్ల శ్రీనివాసులు తదితరులు అధిక సంఖ్యలో ఉన్నారు ఉన్నారు.



## దళిత వాడల్లో అభివృద్ధి శిలాఫలకేనా?

**- దళితవాడల్లో మంజూరైన సిసి రోడ్లు నిర్మాణం సత్వరమే చేపట్టాలి**

**- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలకల బంగారయ్య**







**లింగాల, సూర్య న్యూస్:** దళితవాడల్లో అభివృద్ధి పనులు శిలాఫలాకే పరిమితం కావడం దురదృష్టకరమని, అంబటిపల్లి దళితవాడలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణం సత్వరమే చేపట్టి అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలకల బంగారయ్య మాదిగ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ దళితవాడకు వచ్చే పనులు స్వల్పంగా వస్తాయని అట్టి పనులు కూడా శంకుస్థాపన వరకే పరిమితం కావడంవల్ల దళిత వాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని వాపోయారు.మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామంలో ఎస్సీ కాలనిలో సిసి రోడ్ల నిర్మాణం ఆరేకంటి నర్సింహ ఇంటి నుండి బోరింగ్ బాలయ్య ఇంటివరకు అదేవిధంగా ఎం నర్సింహ ఇంటి నుండి నిరంజన్ ఇంటివరకు 10 లక్షల అంచనా వ్యయంతో ఈ ఏడాది ఫిబ్రవరి 13న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేసి 8 నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు అట్టి సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టలేదని అన్నారు. స్థానిక నాయకులు, కాంట్రాక్టర్లు అంబటిపల్లి దళిత వాడకు వొచ్చిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకుండా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పనులు శంకుస్థాపన వరకే పరిమితం కాకుండా వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలకల బంగారయ్య, ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలకు ఐక్య సంఘాల పోరాటమే పరిష్కారం

## -ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సదానందం గౌడ్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఉపాధ్యాయ సంఘాలు సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని,అప్పుడే పెండింగ్ బిల్లులు,ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనే లక్ష్యంగా పోరాటం చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సదానందం గౌడ్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్ టి యు సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ సాధించబడితే ఎంఈఓ, జే.ఎల్, డిప్యూటీ డిఈఓ ల పదోన్నతులకు మార్గం ఏర్పడుతుందని, ఇంకా ఐదు పెండింగ్ డీలు చెల్లించి పి.ఆర్.సి ని ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపయోగపడని శిక్షణలతో ఉపాధ్యాయుల బోధనకు ఆటంకం కలిగించవద్దని అధికారులను కోరినారు. త్వరలో హెల్త్ కార్డ్స్ ఉత్తర్వులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సదానంద్ గౌడ్ కోరినారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా కే.శ్రీధర్ రావు ,ప్రధాన కార్యదర్శిగా ఎస్. మురళి ఆర్థిక కార్యదర్శిగా ఏ.హనుమంత్ రెడ్డి ,అడిషనల్ జనరల్ సెక్రెటరీగా ఈశ్వర్ అసోసియేట్ అధ్యక్షులుగా కే కరుణాకర్ రెడ్డి ,బి.శేఖర్ స్టేట్ కౌన్సిలర్ గా వి. హనుమంత రెడ్డి, పి.రవి శేఖర్, డి.ప్రభాకర్, పి. సతీష్, కే.రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతన కమిటీతో ఏఐఎస్టిఎఫ్ ఉపాధ్యక్షులు పరమేష్ గారు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం. పర్వత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్,మధు, బాలస్వామి,ఈశ్వర్, గణేశ్ సత్యనారాయణ, సురేష్, అనిల్, రాజశేఖర్, నరేశ్ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో ఎవరికి రక్షణ లేదు. ఎంపీ డాక్టర్ మల్లు రవి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కేంద్ర బీజేపీ పాలనలో దేశంలో ఎవరికి రక్షణ లేకుండా పోయిందని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి లతో కలిసి మల్లురవి మాట్లాడుతూ అత్యుత్తమ స్థాయిలో పనిచేస్తున్న వారికి సైతం రక్షణ కరువైందన్నారు, ఇటీవల సిజెఐపై న్యాయవాది బూటు విసిరిన ఘటనతో పాటు హర్యానా రాష్ట్రంలో ఓ దళిత ఐపీఎస్ అధికారి వివక్ష వేధింపులకు గురై తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోవడం వివక్ష, వేధింపులకు నిదర్శనమని మల్లు రవి తెలిపారు. నిత్యం దళిత ప్రభుత్వ ఉద్యోగస్తులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బతకాల్సిన పరిస్థితి దేశంలో దాపురించిందని మల్లురవి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై నేటికీ చర్యలు తీసుకోకపోవడం దళితులపై మోడీకి ఉన్న బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్యంలో దళిత అధికారులపై వివక్ష, వేధింపులు సరికాదని ఆయన హితవు పలికారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమని మల్లురవి పేర్కొన్నారు. దేశంలో అత్యధిక జనాభా కలిగిన దళితులపై ఇలాంటి చర్యలు బాధాకరమన్నారు. వీటిని తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని మల్లు రవి పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, రేష్మా బేగం, ఆరిఫ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి బి ఏ ఎస్సై ఆంజనేయులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని నారాయణపేట ఏ ఎస్సై ఆంజనేయులు అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఆది వారం నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరియైన పత్రాలు లేని వాహనాలకు 36 కేసులకు గాను 18,వెలు5వందల రూపాయల జరిమానా విధిం చడం జరిగిందని తెలిపారు. వాహనదారులకు రోడ్డు భద్ర త నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల ప్రమాదాల తగ్గుతాయని రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రతి ఒక్క రూ సహకరించాలని తెలిపా రు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయం లో తప్పకుండా హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనా లను నడపరాదు అని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలకు సంబంధించిన ఆర్సి, లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియ మాలు పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఈనెల 14న బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బందుకు పిలుపునిచ్చిన :నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థ ఎన్నికల లో 42%బీసీ రిజర్వేషన్ లపై హై కోర్ట్ స్టే ఇవ్వడాని నిరసిస్తూ రాష్టం లోని అన్ని బీసీ సంఘా ల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన తెలంగాణ బంద్ కు పిలుపు నిస్తూనిర్ణయం తీసుకున్నారు ఈ బంద్ కు మద్దతుగా వనపర్తి టౌన్ వనపర్తి జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘము(రిజిస్ట్రేషన్ నెంబర్ 500/82)మరియు పట్టణ సేవా సంఘము మద్దతు ప్రకటించి నట్లు గాసంఘసభ్యులు నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అశ్విని చంద్రకుమార్. వనపర్తి వనపర్తి టౌన్ గౌరవ అధ్యక్షుడు పుల్లూరి నరసింహ ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అశ్విని రమేష్,ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సదుర్గ పందు.మాజీ అధ్యక్షుడు మహలంక బాలస్వామి, వనపర్తి ఉపాధ్యక్షుడు తక్కశిల నాగరాజు,అశ్విని శేషు,చుక్కల భాస్కర్, వనపర్తి టౌన్ ప్రచార కార్యదర్శి ఏం గడ్డ విజయకుమార్, సింగోటం వెంకటేష్, దొడ్ల బాబు తెలియచేస్తూ ప్రతి ఒక్కరు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.

# 57 సర్వే నెంబర్ లో అక్రమాలకు పాల్పడ్డది బిఆర్ఎస్ నాయకులే.

- మాటలతో కాదని ఆధారాలతో నిరూపిస్తున్నాం.
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అంత అవినీతే..
- అధికారులతో కుమ్మక్కై మున్సిపల్ లో కోట్ల రూపాయలు కొల్లగొట్టారు.
- కాంగ్రెస్ ప్రజా పాలనలో పారదర్శకంగా పనిచేస్తున్నాం.
- అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాం.
- మీరు తీసుకుంటారా సవాల్ విసిరిన...
- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణ నడి ఒడ్డున ఉన్న 57/ఏ/2 సర్వే నెంబర్ లో జిపి లేఔట్ లో ఉన్న 722 గజాల మున్సిపల్ స్థలాన్ని అక్రమాలకు పాల్పడింది బిఆర్ఎస్ నాయకులే అని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆరోపించారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. 57/ఏ/2 సర్వే నెంబర్ లో జిపి లేఔట్ లో ఉన్న 722 గజాల స్థలం అక్రమకు గురైందని గత వారం రోజుల క్రితం మాజీ చైర్మన్ సత్యం, మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు, 2010లో అప్పటి సర్పంచ్ పసుల సుదర్శన్ రెడ్డి హయాంలో పట్టేదారు మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిద్ సర్వే నెంబర్ 57/ఏ/2 లో మూడు ఎకరాలను ఏజిపిఏ సయ్యద్ అలీ, ఏజిపిఏ చీల రాములు కొనుగోలు చేసి 51 జిపి ప్లాట్లను లేఔట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు, అందులో 47, 48, 49, 50, 51, నెంబర్ల గల ప్లాట్లను, 722 గజాల స్థలాన్ని గ్రామపంచాయతీకి ఇవ్వడం జరిగిందన్నారు, ఏజిపిఏ కి ఇచ్చిన ప్లాట్లకు 2020లో మాజీ వైస్ చైర్మన్, మాజీ చైర్మన్ ఎల్ఆర్ఎస్ కట్టారని, ఎక్కడ బయటపడుతుందోనని భయపడి ముందుగానే దుష్ప్రచారాలకు పూనుకున్నారని ఆనంద్ కుమార్ మండిపడ్డారు, ఆ ప్లాట్లకు ఇటీవలే అధికారులతో కుమ్మక్కై ఎల్ఆర్ఎస్ క్లియర్ చేసుకోవడం జరిగిందన్నారు, మాటలతో కాదని ఆధారాలతో నిరూపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు, జిపి కి కేటాయించిన ప్లాట్ల ను ఏజిపిఏ చీల రాములు తన కూతురు చీల శ్రావణికు సబ్ రిజిస్టర్ తో కుమ్మక్కై రిజిస్ట్రేషన్ చేశారని, ఆ ప్లాట్ కు విట్నెస్ గా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారన్నారు, అదేవిధంగా 56 సర్వే నెంబర్ లో 2011లో వికలాంగులకు 180 గజాల 28 నెంబర్ గల ప్లాట్ ను గ్రామపంచాయతీ నుండి వికలాంగులకు ఇవ్వడం జరిగిందని, 2023లో బిఆర్ఎస్ నాయకులు, కో ఆప్షన్ మెంబర్ ఖలీలుద్దీన్ తొమ్మిది లక్షలకు గిరిధర్ గౌడ్ కు అమ్మడం నిజం కాదా అని ఆనంద్ కుమార్ ప్రశ్నించారు, మున్సిపల్ స్థలాలను ఆక్రమించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని, నేను నిరూపిస్తే మీరు రాజకీయం సన్యాసం తీసుకుంటారా అని ఆనంద్ కుమార్ సవాల్ విసిరారు, తప్పుడు మాటలతో ప్రజలను మోసం చేయడం కాదని నిజం మాట్లాడాలని హితవ్ పలికారు, పట్టణ ప్రజల రక్తం తాగి టాక్సీలు వసూలు చేశారని తన వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ కు టాక్సీ కట్టకపోవడం అవినీతికి నిదర్శనమని ఆయన అన్నారు, 2018లో వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ పూర్తయిందని, అప్పటి బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం ఉన్నారన్నారు, మున్సిపల్ నుండి అక్యుపెన్సీ సర్టిఫికెట్ కూడా జారీ చేయడం జరిగిందని, దాదాపు ఏడు సంవత్సరాల పూర్తవుతున్న ఇప్పటివరకు వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ కు టాక్సీ కట్టకపోవడం ఆంతర్యం ఏంటని ఆనంద్ కుమార్ ప్రశ్నించారు, 30 నుండి 40 లక్షల వరకు పెండింగ్ లో టాక్సీ ఉందని, కాంప్లెక్స్ లో వివిధ వ్యాపార సముదాయాలు నడుస్తున్నయన్నారు, అసెస్మెంట్ కోసం అధికారులు పోతే బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు, అదేవిధంగా నాగర్ కర్నూల్ రోడ్డును ఆక్రమించారని ఆర్ అండ్ బి అధికారులు ప్రశ్నిస్తే అధికారులను సైతం భయభ్రాంతులకు గురిచేశారని ఆయన పేర్కొన్నారు, అధికారులతో కుమ్మక్కై మున్సిపల్ లో కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ఆయన విరుచుకుపడ్డారు, ఆధారాలతో మా దగ్గర ఉన్నాయని ప్రజలకు వివరిస్తామన్నారు. బిఆర్ఎస్ నాయకులు అక్రమ లేఅవుట్ చేసి అమాయక ప్రజలకు ప్లాట్లను విక్రయించారని, మాడుగేజ్ చేయకుండానే రిలీజ్ చేయడం మీకు తెలియదా అని మాజీ చైర్మన్ సత్యం ను ప్రశ్నించారు, ఆ అక్రమ లేఅవుట్ లో కొన్న అమాయక ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, అసిస్టెంట్ శ్రీధర్ రావు 69లక్షలు అవినీతికి పాల్పడలేదా అని ఆయన ప్రశ్నించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎక్కడ అవినీతికి తావు లేకుండా అవినీతికి పాల్పడ్డ డబ్బులను రికవరీ చేసినట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రజా పాలన మా నాయకుడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సారథ్యంలో పారదర్శకంగా పని చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు, మేము మీలా చిల్లర రాజకీయాలు చేస్తే మీ బిల్డింగే ఉండదని ఆయన హెచ్చరించారు, అదేవిధంగా మున్సిపల్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు 30 లక్షల రూపాయలు ఐదు శాతం కమిషన్ తో జీతాలు చెల్లించేవారని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వచ్చాక కమిషన్లు లేకుండా కాంటాక్ట్ పద్ధతిని తొలగించినట్లు తెలిపారు, అప్పటికే మున్సిపల్ లో దాదాపు జీతాల పేరు మీద ఒక కోటి 80 లక్షల రూపాయలు అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు, పది సంవత్సరాల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకుల పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ ప్రారంభం కాలేదని కల్వకుర్తిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వచ్చాక రెండు కోట్లు రూపాయలు ఖర్చు చేసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు, టిఆర్ఎస్ నాయకులు ఒక ప్రభుత్వ ఉద్యోగికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తే అది తొలగించి అందత్వం తో బాధపడుతున్న ఫరిధికు ఇవ్వడం జరిగిందన్నారు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం దానిపై రాజకీయం చేయడం పై ఆయన మండిపడ్డారు, ఇటీవల నియోజవర్గంలో దాదాపు 30 కోట్ల నిధులు మున్సిపల్ అభివృద్ధికి ఎమ్మెల్యే తేవడం జరిగిందని గుర్తు చేశారు, అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అని అవినీతి అంటేనే బిఆర్ఎస్ నాయకులు అని ఆయన పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రజాపాలనలో అవినీతికి తావు లేకుండా ప్రజాపాలన చేస్తున్నామని ఆనంద్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పసుల సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మాజీ కౌన్సిలర్లు ఎజాస్, గోరేటి శ్రీను, బాలు నాయక్, నాయకులు షాన్ వాజ్ ఖాన్, హనుమ నాయక్, పాండురంగారెడ్డి, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## టపాసుల విక్రయదారులు నియమాలు పాటించాలి. - ఎస్పిడి.జానకి



**పాలమూరు సూర్య న్యూస్:** దీపావళి సందర్భంలో టపాసుల విక్రయదారులు తప్పనిసరిగా చట్టపరమైన నియమాలను పాటించాలని ఎస్పీ డి. జానకి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టపాసుల విక్రయ యజమానులు తెలంగాణ ఎక్స్ప్లోజీవ్స్ యాక్ట్ 1884,రూల్స్ 2008 ప్రకారం అనుమతి తీసుకోవాలన్నారు. రద్దీ ప్రదేశాలు, ట్రాఫిక్ రద్దీ,ప్రాంతాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, పెట్రోల్ బంకులు, వివాదాస్పద స్థలాలలో ఏర్పాటు టపాసుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయొద్దని ప్రకటనలో తెలిపారు. సంబంధిత తహసీల్దార్, ఫైర్ విభాగం,పోలీసు శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.

# ధర్మం ముసుగులో దౌర్జన్యాలు

### - చీఫ్ జస్టిస్ పై దాడిని ఖండిస్తూ జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత, ఉద్యోగ, ప్రజా సంఘాలు



**పాలమూరు సూర్య న్యూస్:** ధర్మం ముసుగులో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే గాక, భారత రాజ్యాంగంపై దళితులపై దాడులకు తెగబడుతున్నారని వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవనంలో కేవీపీఎస్, డి వై ఎఫ్ ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కురుమయ్య డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్, ఎమ్మార్పీఎస్, టిఎంఆర్పిఎస్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు బోయపల్లి నరసింహులు, బాలరాజు, నారాయణ, రామకృష్ణ మాట్లాడారు. భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై చెప్పుతో దాడి యత్నం చేయడం దుర్మార్గమన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ల మతోన్మాద విద్వేషాల ఫలితమే దాడి జరిగిందని ఆరోపించారు. దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండటాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి జీర్ణించుకోలేకపోతుందని ఆరోపించారు.ఆర్ఎస్ఎస్ బిజెపి లు పథకం ప్రకారం కక్ష పెంచుకొని జస్టిస్ గవాయిపై ఉద్దేశపూర్వక దాడి చేసిందన్నారు. దాడులతో జస్టిస్ గవాయి బెదిరించడానికి ప్రయత్నం చేస్తే ఆయన ప్రతి సమాధానం చెబుతారని, దేశ ప్రజలు జస్టిస్ గవాయికి అండగా నిలబడతారని చెప్పారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవైకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి భరత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు తిరుపతయ్య , శామ్యూల్, శ్రీనాథ,చర్మకారుల సంఘం జిల్లా కన్వీనర్ టంకర, రాములు, మనోహర్ పాల్గొన్నారు.

## వసతి గృహం తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



**జడ్చర్ల రూరల్,సూర్య న్యూస్:** రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం మరియు షెడ్యూల్ కులాలు బాలుర వసతి గృహం, జడ్చర్లలో బాలికల మినీ గురుకులం ను ఆదివారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కేంద్రంలో మెట్టు గడ్డ లో గల షెడ్యూల్డ్ తెగలు బాలుర కళాశాల వసతి గృహం మరియు వెంకటేశ్వర కాలనీలో ఉన్నషెడ్యూల్ కులాలు బాలుర వసతి గృహంను ఆయన తనిఖీ చేశారు.వసతి గృహాలు టిఫిన్ చేస్తున్న విద్యార్థులతో మాట్లాడారు, టిఫిన్ లొ చట్నీ లో నీరు ఎక్కువ వేసి పలుచగా చేయడం తో హాస్టల్ వార్డెన్ కు మెమో జారీ చేయాలని షెడ్యూల్డ్ కులాలాల అభివృద్ధి అధికారిణి ని ఆదేశించారు. జడ్చర్ల లో బాలికల మినీ గురుకులం తనిఖీ జడ్చర్ల లొ బాలికల మినీ గురుకులంను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థుల కు ప్రతి రోజు ఉపయోగించే నిత్యావసర సరకులను, కూరగాయలు, వంట గదిని పరిశీలించారు.

## ఆర్థిక సాయం అందజేత. ఉప్పల



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన సంగాయపేట లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయాన్ని వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మూడు వేల రూపాయల ఆర్థికసాయాన్ని తన అనుచరుల ద్వారా అందజేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షుడు యాదయ్య, పోతుగంటి నరేందర్, నిరంజన్, పాండు, బాలరాజు, కృష్ణ, విష్ణు తదితరులు ఉన్నారు.

## ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. - ఏ ఎస్సై ఉస్మాన్



**మద్దూర్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఏ ఎస్సై ఉస్మాన్ ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు, యువతకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు, నూతన పోలీస్ చట్టాలు, బాల్యవివాహాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలా పలు సామాజిక అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికగా మోసాలు జరిగే ప్రమాదం అధికంగా ఉంది సైబర్ నేరాల పట్ల జాగ్రత గా ఉండాలన్నారు.

## జాజాపూర్ లో ఘనంగా ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మండలం జాజాపూర్ లో ఆదివారం ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూర్తి గణవేష్ తో వందలాది మంది కార్యకర్తలు పతసంచలన్(శోభాయాత్ర): పుర వీధుల్లో నిర్వహించా రు. శోభా యాత్రలో సంఘ కార్యకర్తలపై మహిళలు, వివిధ సంఘాల కార్యార్తలు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మార్గ నిర్దేశనం చేస్తూ దేశంలో సమరసత భావన నెలకొ ల్పడమే సంఘం ప్రధాన లక్ష్యం అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సాధన దిశగా పోరాడుదాం-బెక్కం జనార్దన్




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రం ప్రెస్ క్లబ్ లో ఆదివారం వివిధ బీసీ కులసంఘనాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం లో బీసీ జేఏసీ నూతన కమిటీ చైర్మన్ గా బెక్కం జనార్దన్ ను ఎన్నుకున్నారు. బెక్కం జనార్దన్ మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్ కోసం అలుపెరుగని పోరాటం చేయడానికి గతంలో సకజన సమ్మె మిలియన్ మార్చ్ ఏ విధంగా అయితే సైరన్ మోగిందో మరో మూడవ బీసీ ఉద్యమం మహబూబ్నగర్లో మొదలయిందని బెక్కం జనార్దన్ అన్నారు. ప్రతి కుల సంఘం భాగస్వామ్యయ్యారు. రాబోయే రోజుల్లో ప్రతిరోజు ఒక కార్యక్రమం చొప్పున ముందుకు తీసుకుపోతామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పూర్తయ్య వరకు ఈ పోరాటం సాగుతుందని అన్నారు. అన్ని పార్టీలు బీసీ నాయకులు కుల సంఘాలు బీసీ ఆర్గనైజేషన్ సభ్యులందరూ ఏకం కావడానికి బీసీ జేఏసీ అనేది ఏర్పడిందని అన్నారు. ప్రతికుల సభ్యులు మరియు బిసి సంఘాలు ఉద్యోగ సంఘాలు అన్నీ కూడా ఏకమయ్యాయని అన్నారు. బీసీ జేఎ సి కన్వీనర్ లుగా కుర్ర మౌని వెంకటయ్య ,పాండురంగం ,శేఖరాచారి, శ్రీనివాస్ సాగర్ ,ఎన్ ప్రభాకర్ ,లక్ష్మీకాంత్ కిన్నెర ,శేఖర్ ,గంగాధర్ ,వెంకట రాములు ,విజయకుమార్ ,మహేందర్ ,మున్నూరు రాజు ,పురుషోత్తం రాంచందర్ జి ,జలజం రమేష్ ,సాయిలు యాదవ్ ,మైత్రి యాదయ్య, ప్రేమ్ సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని వారు తెలియజేశారు.

# ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతాం

**- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు**




**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** గిరిజన ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అచ్చంపేట పట్టణంలోనీ టీఎన్జీఓ భవన్లో తెలంగాణ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మూడావత్ శంకర్ నాయక్, డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు భరత్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, కే ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు జర్పుల శివ ప్రచండ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి, సిఐటియు టౌన్ ప్రెసిడెంట్ రాములు, పౌర హక్కుల సంఘం జిల్లా నేతలు వెంకటేష్, బీఎస్పీ నియోజకవర్గ నాయకులు కృపానందం, తదితరులు హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజ్ కార్మికులు నేటికీ 31 రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకోవడం సరైనది కాదని తమ సమస్యల పరిష్కారం కోసం వినూత్నమైన పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేయాలని పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధ్యం అవుతాయని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగించాలని పిలుపునిచ్చారు గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 64 జీవో తీసుకొస్తే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలకు కోతలు విధించే జీవోను అమలు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు డైలీ వేజ్ వర్కర్లు సమ్మె చేస్తే రోజుకు 1000 రూపాయలు ఇచ్చి హాస్టల్లో పనిచేయించుకుంటున్నా ప్రభుత్వ డైలీ వెజ్ వర్కర్స్ 35 సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో పనిచేస్తున్నారని అట్లాంటి వారికి టైం స్కేల్ అమలు చేస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అధికారులు వీరికి వేతనాలు పెంచడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ వెయ్యి రూపాయలు డైలీ వెజ్ వర్కర్లకు ఇస్తే పని చేయరా అని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో డైలీ వేజి వర్కర్స్ యూనియన్ నాయకులు పర్వతాలు, ప్రజా సంఘాల నాయకులు కార్మిక సంఘాల నాయకులు వర్కర్లకు మద్దతుగా మాట్లాడారు.

# బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- డిసిసి అధ్యక్షుల ఎంపిక కోసం నివేదికను ఏఐసిసికి అందిస్తాం**

**- డిసిసి ఎన్నికల అబ్జర్వర్, పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి వేలు నారాయణస్వామి**



**నాగర్ కర్నూల్ ,సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆమోదం మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే అభ్యర్థులను అందరి ఆమోదంతో ఎన్నుకుంటామని పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి, డిసిసి ఎన్నికల అబ్జర్వర్ వేలు నారాయణస్వామి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి నివాసంలో డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల డిసిసి అధ్యక్షుల ఎన్నికల కోసం ఏఐసీసీ తనను అబ్జర్వర్ గా పంపడం జరిగిందని నారాయణస్వామి అన్నారు. ఈ మూడు జిల్లాలకు సంబంధించి ఆశావాహుల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. తమకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి వారి తో సమావేశం అవుతామన్నారు. వారి హెూదా పార్టీ కోసం వారు చేసిన కృషి ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని నివేదికను ఏఐసీసీకి ఈనెల 22వ తేదీ వరకు పంపడం జరుగుతుందన్నారు. ఆదివారం రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి నాగర్ కర్నూల్ డి సి సి అధ్యక్ష పదవి కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకు సమావేశం ఏర్పాటు చేసి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారితో ప్రత్యేక సమావేశం ఉంటుందన్నారు. మూడు రోజులపాటు నాగర్ కర్నూల్, వనపర్తి,గద్వాల జిల్లాలలో డీసీసీ అభ్యర్థుల ఎంపిక కోసం ఇక్కడే ఉండి సమావేశాలను ఏర్పాటు చేసి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తామన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు నారాయణస్వామి సమాధానం ఇస్తూ 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉందన్నారు. డిసిసి అధ్యక్షుల ఎంపిక ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లా ఆదేశాల మేరకు వారే ప్రకటన చేస్తారని వేలు నారాయణస్వామి అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, అబ్జర్వర్లు బొజ్జ సంధ్యారెడ్డి, సాంబుల శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, కోటేష్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ తదితరులున్నారు.

# మిషన్ భగీరథ లీకేజీలు పట్టని అధికారులు

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలోని పలుచోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు నెలకొని తాగునీరు వృథాగా పోతున్న సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లయినా లేదని ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు, లీకేజీల సమస్య ఎంతోకాలంగా నెలకొంది, లీకేజీలు అరికట్టాలంటూ ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించు కోక పోవడం శోచనీయకరంగా మారింది, మండల కాంప్లెక్స్ కార్యాలయాల ఎదుట, సింగిల్ విండో కార్యాలయం ఎదుట, పశువుల సంత దగ్గర, తెలకపల్లి నుంచి రాకొండ వైపు ప్రధాన రహదారికి ఇరువైపుల 15 చోట్ల మిషన్ భగీరథ పథకం పైప్ లైన్ లీకేజీల మయంగా మారింది, ఫలితంగా రోడ్డు వెంట తాగునీరు మల్లుకుని మడుగులుగా మారాయి, కొన్ని మడుగులు కుంటలను తలపిస్తున్నాయి, అదేవిధంగా తెలకపల్లి నుండి నాగర్ కర్నూల్ వైపు ప్రధాన రహదారి వెంట దాసుపల్లి గేటు, రామ్ రెడ్డి పల్లి,చిన్న ముద్దునూరు, అనంతసాగర్ గేటు, జమిస్తాపూర్ గేటు తదితర చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీల పర్వం కొనసాగుతుంది, ప్రతి నిత్యం తాగునీరు వృథాగా పోతుంది , ఫలితంగా తాగునీటి సరఫరాలో కలుషితాలు ఏర్పడి ప్రజలు వ్యాధుల బారిన పడి అవస్థలు పడుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ పథకం అధికారులు స్పందించి ఆయా చోట్ల తాగునీటి పైపులైన్ లీకేజీలు తగిన మరమ్మతుల ద్వారా లీకేజీలు అరికట్టి ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నారు.





## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757